జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 15 | మార్చి | 2025 • పేజీలు : 4

## ఘనంగా హోలీ వేడుకలు



**ఇల్లందు, మార్చి 14, ప్రజాజ్యోతి:** హోలీ పండుగ వేడుకలను శుక్రవారం ప్రశాంత వాతావరణంలో జరుపుకున్నారు. టేకుల పల్లి మండలంలోని కోయగూడెం గ్రామంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఆయన సతీమణి కోరం లక్ష్మికి ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను, ఇల్లందు, టేకుల పల్లి సిఐలు బత్తుల సత్యనారాయణ, తాటి పాముల సురేష్, ఎస్ఐలు, పార్టీ నాయ కులు మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, గందె సదానందం, శివరాత్రి ఎల్లయ్య, చిట్టిబాబు, పొద్దుటూరి నాగేశ్వరరావు, నరసింహారావు, ధనుంజయ్ లు కలిసి రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిదంగా కొత్తగూడెం

మిగతా 2 లో...



- నియోజకవర్గం లో మరో 10 డయాలసిస్ బెడ్లు అందుబాటులోకి
- 200 మంది రోగులకు డయాలసిస్ సేవలు
- 16న కొత్తగూడెం, పాల్వంచ కేంద్రాల్లో డయాలసిస్ మిషన్స్ ప్రారంభించనున్న కూనంనేని
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు కూనంనేని కృషి

# తీరనున్న డయాలసిస్ రోగుల ఆర్థిక కష్టాలు

**కొత్తగూడెం , మార్చి 14 , ప్రజాజ్యోతి :** పేదవర్గాల ప్రభుత్వ వైద్య శాలల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు చేస్తున్న కృషి ఫలిస్తోంది. నియోజకవర్గంలో డయాలసిస్ సేవలను విస్తరించాలనే లక్ష్యంతో నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడెం ఆస్పత్రిలో డయాలసిస్ మిషనలు పెంచి సేవలను విస్తరించడంతో అదేవిధంగా పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని సాధించడంలో కూనంనేని సఫలీకృతులయ్యారు. అసెంబ్లీ ఎన్నికలవరకు నియోజకవర్గంలోని కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో కేవలం ఐదు యంత్రాలు మాత్రమే అందుబాటులో ఉండగా ఎమ్మెల్యేగా కూనంనేని గెలిసిన అనంతరం డయాలసిస్ రోగుల ఇబ్బందులను గుర్తించి మిషిన్ల సంఖ్యను పెంచేందుకు కృషిచేశారు. పలుమార్లు రాష్ట్ర ముఖ్య మంత్రి,

మిగతా 2 లో...

## ఘనంగా శ్రీ సంతాన వేణుగోపాలస్వామి తిరుకళ్యాణ మహోత్సవం



**బూర్గంపహాడ్, మార్చి14, ప్రజా జ్యోతి :** బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి గ్రామంలో గోదావరి నదీతీరాన కొలువైన శ్రీశ్రీశ్రీ సంతాన వేణుగోపాలస్వామి తిరుకళ్యాణ మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేదపండితులు, అర్చకుల మంత్రోచ్ఛరణలు, మేళతాళాలు, భాజాభజంత్రీల నడుమ అభిజిత్ లగ్నంలో మధ్యాహ్నం 12.06 గంటలకు స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించారు. తాళ్లూరి రాజాశ్రీకృష్ణ–గాయత్రీ, తాళ్లూరి జయశేఖర్–నీలిమ దంపతుల సౌజన్యంతో నిర్వహించిన ఈ కల్యాణంలో తాళ్లూరి చేశేకర్ నీలిమ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు స్వర్ణ కిరీటాలు బహుకరించారు. తాళ్లూరి ట్రస్టు చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్యతో పాటు ఎన్నారైలు డాక్టర్ అనితారాణి–గొట్టిపాటి ప్రవీణ్ కుమార్, ట్రస్టు డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ–విజయ రేణుక దంపతులు కుటుంబసభ్యులు పాల్గొని పట్టువస్త్రాలు సమర్పించగా అర్చకులు వైభవంగా ఈ కల్యాణాన్ని నిర్వహించారు. కల్యాణం అనంతరం స్వామివారికి తాళ్లూరి

మిగతా 2 లో...



# సీతారాముల కల్యాణ పనులు ప్రారంభం

- తలంబ్రాల తయారీకి శ్రీకారం
- వైభవంగా రామయ్యకు డోలోత్సవం, వసంతోత్సవం



**భద్రాచలం, మార్చి 14, ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో పొల్గుణ పౌర్ణమి సందర్భంగా సీతారాముల కల్యాణ పనులను ఆలయ అధికారులు, అర్చకులు శుక్రవారం లాంచనంగా ప్రారంభించారు. ఏప్రిల్ 8న జరగనున్న సీతారాముల కల్యాణానికి శుక్రవారం నుంచి పనులు ప్రారంభమయ్యాయి. ముందుగా మాఘ పౌర్ణమి సందర్భంగా బేడా మండపంలో సీతారాములుకు విశేష అభిషేకం నిర్వహించిన అర్చకులు అనంతరం వైకుంఠ ద్వారం ఎదుట తలంబ్రాలు కలిపే వేడుకను నిర్వహించారు. స్వామివారిని వైకుంఠద్వారం వద్దకు తీసుకువచ్చి రోలు, రోకలికి పూజలు చేశారు. వైష్ణవ ముత్తైదువులు, ఆలయ ఈవో, అర్చకులు పసుపు కొమ్ములు దంచి కల్యాణ తలంబ్రాలు కలిపారు. బియ్యంలో ఎనిమిది రకాలతో కూడిన ద్రవ్యాలు కలిపారు. బియ్యం, పసుపు, నెయ్యి, చందనం, బుక్కా, గులాములు, అత్తరు కలిపి తలంబ్రాలను తయారుచేశారు. అనంతరం తెలుగు రాష్ట్రాల్లో వివిధ

మిగతా 2 లో...

## ఘనంగా హోలీ వేడుకలు



(మొదటి పేజీ తరువాయి...)

ఎస్పి కార్యాలయం ఎస్పి రోహిత్ రాజ్ కు ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను, ఇల్లందు, టేకులపల్లి సిఐలు బత్తుల సత్యనారాయణ, తాటిపాముల సురేష్, ఎస్ఐలు హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు రంగులు జల్లుకొని హోలీ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

## తీరనున్న డయాలసిస్ రోగుల ఆర్థిక కష్టాలు

(మొదటి పేజీ తరువాయి...)



మంత్రులను, వైద్యశాఖ ఉన్నతాధికారులను సంప్రదించి నియోజకవర్గానికి ఏడాదికాలంలో అదనంగా 15 యంత్రాలను మంజూరుచేయించగలిగారు. ప్రస్తుతం పాల్వంచలో ఐదు మిషన్లు అందుబాటులో ఉండగా మరో ఐదు మిషన్లు, కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రస్తుతం ఐదు మిషన్లు అందుబాటులో ఉండగా మరో ఐదు మిషన్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ నెల 16న కూనంనేని చేతులమీదుగా నూతనంగా మంజూరైన మిషన్లు ప్రారంభింపచేయనున్నారు. నియోజకవర్గంలో 20 మిషన్లు డయాలసిస్ రోగులకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుండగా ప్రతి రోజు రెండొందల మందికి డయాలసిస్ సేవలు అందనున్నాయి. కొత్తగూడెం ఆస్పత్రిలో 15 మిషిన్లకు పెంచేందుకు కృషి జరుగుతోంది, ఇందుకు సంబందించిన సర్వే కూడా పూర్తి కాగా నెలరోజుల వ్యవధిలో మరో ఐదు మిషిన్లు మంజూరు కానున్నాయి. రాష్ట్ర వ్యాపితంగా ఏ నియోజకవర్గంలోనూ ఇరవై మిషన్లు అందుబాటులో లేని పరిస్థితి ఉండాగా కేవలం కొత్తగూడెం నియోజకవర్గంలో కూనంనేని కృషితో పేద రోగులకు 20 మిషన్లు డయాలసిస్ సేవలు అందనున్నాయి. ప్రభుత్వ వైద్య శాలల్లో డయాలసిస్ యంత్రాలు అందుబాటులోకి రావడంతో ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఒక్క సిట్టింగుకు సుమారు రూ.3 వేల నుంచి రూ.6వేలు వెచ్చించి పెదలు ప్రాణాలు నిలుపుకునే పరిస్థితులు అధిగమించినట్లైంది. డయాలసిస్ యంత్రాల మంజూరు కోసం, ప్రభుత్వ వైద్యం బలోపేతం కోసం కూనంనేని చేస్తున్న కృషిని పేదవర్గాలు హర్షిస్తున్నాయి.

## ఘనంగా శ్రీ సంతాన వేణుగోపాలస్వామి తిరుకళ్యాణ మహోత్సవం



(మొదటి పేజీ తరువాయి...)

కుటుంబీకులు ప్రత్యేక పూజలు నిర్వహించి కల్యాణానికి వచ్చిన భక్తులకు భారీగా అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, మాజీ సర్పంచ్ కొర్సా లక్ష్మి, తాళ్లూరి రాధాకృష్ణ, తాళ్లూరి రమేష్, చేకూరి ప్రసాద్, మదపాటి ప్రకాష్, మోహన రావు, తాళ్లూరి జగన్నాధరావు, మహంకాళి రామారావులతో పాటు, వివిధ గ్రామాల నుండి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

# అమలుకాని హామీలిచ్చి ... ఆపై చేతులెత్తేశారు

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతుంది
- ప్రజలకు మాత్రం ఏ పథకం అమలు కావట్లేదు
- ప్రజా సమస్యలపై పోరాటం చేద్దాం
- రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే
- బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే, అశ్వారావుపేట నియోజకవర్గ ఇంఛార్జ్ మెచ్చా నాగేశ్వరరావు.



**అశ్వారావుపేట, మార్చి 14, ప్రజాజ్యోతి :** ఎన్నికల్లో గెలవడానికి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అమలు కాని మోసపూరిత హామీలు ఇచ్చి ఆపై చేతులెత్తేసారని అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని మామిళ్ల వారి గూడెం గ్రామంలో వివాహ వేడుకలో పాల్గొని ఆయన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వనపర్తి మోహన్ రావు నివాసంలో ముఖ్య నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకత పెరుగుతుందని, అధికారంలోకి రావాలనే కాంక్షతో అడ్డగోలు హామీలు ఇచ్చారన్నారు. వారిచ్చిన హామీలు అమలు చేయలేమన్న విషయం వారికి ముందే తెలుసని , కాంగ్రెస్ నాయకులకు మాత్రం దోచుకుందాం... దాచుకుందాం అనే పథకం పక్కాగా అమలవుతుందని, పేదవారికి మాత్రం ఎటువంటి సంక్షేమ పథకాలు దరిచేరట్లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజల్లో చర్చించడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఎవరు అధైర్య పడవద్దని ప్రతి ఒక్కరికి అండగా ఉంటానన్నారు. ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఈరోజు పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు అంతే స్థాయిలో గౌరవం దక్కే బాధ్యతను తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకన్న బాబు, సీనియర్ నాయకులు మందపాటి రాజా మోహన్ రెడ్డి, చిన్న సత్యనారాయణ, తాండ్ర యుగంధర్, కూరపాటి నరేష్ , మిండా శ్రీనివాసరావు, పొట్ట రాము, తదితరులు పాల్గొన్నారు.

## చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తే హోలీ

- నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా హోలీ సంబరాలు.



**అశ్వారావుపేట, మార్చి 14, ప్రజాజ్యోతి:** చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే హోలీని నియోజకవర్గ వ్యాప్తంగా చిన్నారులు, యువత ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ప్రజలు ఈ పండుగ రోజు ప్రత్యేకంగా పూజలను నిర్వహించి, తీపి వంటకాలను చేసుకుని ఆరగించారు. రాజకీయనేతల నుంచి అధికారులు, సామాన్య ప్రజల వరకూ రంగులు చల్లుకుని సంబరంగా ఈ హోలీ వేడుకలో పాల్గొన్నారు.

## జానపద కళాకారుల సంఘం ఎన్నిక

- డివిజన్ అధ్యక్షుడిగా ఎండి మూర్తుజా.



**అశ్వారావుపేట, మార్చి 14, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం డివిజన్ అధ్యక్షుడిగా నియోజకవర్గ కేంద్రానికి చెందిన ఎండి మూర్తుజా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ఆ సంఘం సమావేశం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా జిల్లా, డివిజన్ లకు నూతన కమిటీలను ఎన్నుకున్నారు. పట్టణానికి చెందిన సీనియర్ కళాకారుడు మూర్తుజా డివిజన్ అధ్యక్షుడిగా, జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించనున్నారని రాష్ట్ర సంఘం బాధ్యులు తెలియజేశారు. డివిజన్ అధ్యక్షుడు తో పాటు జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన మూర్తుజాను జిల్లాలోని కళాకారులు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు.

## సీతారాముల కల్యాణ పనులు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి...)

ప్రాంతాల నుంచి మహిళలు భక్తిశ్రద్ధలతో గోటితో వలిచి తీసుకువచ్చిన కోటి గోటి తలంబ్రాలను స్వామివారి తలంబ్రాల్లో కలిపారు. తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా కదిలివచ్చిన భక్తులతో వైకుంఠ ద్వారం ప్రాంగణం, మిథిలా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. స్వామివారి తలంబ్రాలను కలపడానికి మహిళలు పోటీపడ్డారు. బియ్యంలో తలంబ్రాలు చూసి మహిళా భక్తులు అనంద పారవశ్యంలో మునిగితేలారు. అనంతరం సీతారాములుకు వసంతోత్సవం, లోలోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

### ▪ రాములోరికి వసంతోత్సవం...

భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో సీతారాములుకు వసంతోత్సవం వేడుక ఘనంగా జరిగింది. పాల్గుణ పౌర్ణమి సందర్భంగా ఉదయం స్వామివారికి విశేష అభిషేకం నిర్వహించిన అర్చకులు అనంతరం డోలోత్సవం వసంతోత్సవ వేడుకను ఘనంగా జరిపారు. ముందుగా సీతాలక్ష్మణ సమేత శ్రీరామచంద్ర స్వామి వారిని మంగళవాయిద్యాల నడుమ లేదా మండపం వద్దకు తీసుకువచ్చి ఊయలలో వేంచేపింప చేశారు. ఆనంతరం హరిదాసులు, భక్తరామదాసు రచించిన కీర్తనలు అలపిస్తుండగా ఊయలలో వేంచేసి ఉన్న స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం నీటిలో సుగంధ ద్రవ్యాల పన్నీరు, గులాములు కలిపి వసంతాన్ని తయారు చేసి స్వామివారికి వసంత వేడుక నిర్వహించారు. ప్రధాన ఆలయంలోని సీతారాములకు, బేడామండపంలోని ఉత్సవమూర్తులకు ఆలయ అర్చకులు వసంతాన్ని చల్లారు. అనంతరం స్వామివారికి ఎరుపురంగు పూసి వేడుక జరిపారు. అనంతరం భక్తులపై వసంతాన్ని చల్లడంతో వసంతోత్సవ వేడుక ఘనంగ పూర్తయింది.



# రంగుల కేళి.. ఊరు వాడా హోలీ సంబురాలు





**కొత్తగూడెం, మార్చి 14, ప్రజాజ్యోతి :** స్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా హోలీ సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం ఉదయం తెల్లవారుజామునుంచే కామదహనం నిర్వహించి హోలీని అత్యంత ఘనంగా చిన్నారులు,పెద్దలు కలిసి ఆనందోత్సహాల నడుమ హోలీ సంబురాలను జరుపుకున్నారు. గ్రామీణ ప్రాంతంలో హోలీ సంబురాలు జోరుగా సాగాయి. చిన్నలు, పెద్దలు కలిసి రంగులను పులుముకుని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జిల్లాలో మీణ ప్రాంతంలో ఎక్కువగా పండుగ వాతావరణం సంతరించుకుంది. కొత్తగూడెంలో తొలిసారిగా హోలీ ని పురస్కరించుకుని రైన్ డ్యాన్స్ ఏర్పాటు చేసి ఉత్సాహాకులను ఒక దగ్గరకు చేర్చి సంబురాలను హోరెత్తించారు. ప్రధానంగా యువత రద్దీగా ఉన్న రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతున్న వారిని పోలీస్ శాఖ అడ్డుకుంది. త్రిబుల్ రైడింగ్ వాహనాలను నడిపే వారిపై దృష్టి సారించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఆనందంగా హోలీ జరుపుకోవడం అధికారులు సైతం ఊపిరి పీల్చుకున్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం,ఎస్ పి. కార్యాలయం హోలీ సంబురాలను హోరెత్తించారు.



## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**టేకులపల్లి, మార్చి15, ప్రజాజ్యోతి :** జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని బోడు లో శుక్రవారం జనసైనికుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. జనసేన పార్టీ అవతరించి నేటికీ 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఎన్నో అవమానాలు ఆటుపోట్లు ఎదుర్కొని రెండు చోట్ల ఓడిపోయాయి కూడా ఒక్క ఎమ్మెల్యే కూడా లేకుండా, ప్రజల మధ్యన తిరుగుతూ, ప్రజా సమస్యలపై పోరాడినటువంటి కఠిన శ్రమ చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కష్టానికి రాష్ట్ర ప్రజానీకం మొత్తం ఒక్కసారిగా జనసేన వైపు చూసే విధంగా పోటీ చేసి 21 స్థానాల్లో పూర్తిగా విజయం సాధించారు. జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం లోకి అడుగు పెడుతున్న సందర్భంగా బోడు గ్రామపంచాయతీ లో జన సైనికులు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా హోలీ పండుగ వేడుకలు



**టేకులపల్లి, మార్చి 15, ప్రజాజ్యోతి :** టేకులపల్లి మండల వ్యాప్తంగా హోలీ పండుగ సందర్భంగా ప్రతి ఊరురా హోలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం బొమ్మన పల్లిలో హోలీ వేడుకలలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్ పాల్గొన్నారు. టేకులపల్లి బోడు రోడ్ సెంటర్లో లో హోలీ వేడుకలలో ఉదయం నుంచే యువతీ యువకులు, విద్యార్థులు రంగుల పొట్లాలతో వీధుల్లో సంచరిస్తూ ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటూ రంగునీళ్లు చల్లు కుంటూ కేరింతలు కొడుతూ ఆనందంగా గంతులు వేశారు. హోలీ.. హోలీల రంగ హోలీ.. అంటూ చిందులు వేశారు. గ్రామంలో చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు రంగులు పూసుకుని ఎంతో ఆనందంగా పండుగ జరుపుకుంటున్నారు. జీవితాల్లో ఆనందాన్ని నింపడమే ఈ పండుగ ముఖ్య ఉద్దేశం. రంగులతోనే కాకుండా డీజే పాటలు, రెయిన్ డ్యాన్స్లతో ఎంజాయ్ చేస్తున్నారు.

## బడ్జెట్ లో వద్దిపేట చెక్ డ్యామ్ కి నిధులు కేటాయించాలి

- మండల కేంద్రంగా అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి
- డిగ్రీకళాశాల ఏర్పాటుపై బడ్జెట్ సమావేశాలలో ప్రకటన చేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు.

**చర్ల, మార్చి 14, ప్రజాజ్యోతి :** మార్చి19న రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టే బడ్జెట్ లో వద్దిపేట చెక్ డ్యామ్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని అలాగే తాలిపేరు ప్రాజెక్టు అదనపు గేట్లు నిర్మాణం ,ప్రాజెక్టు ఆధునీకరణకు బడ్జెట్ లో నిధులు కేటాయించాలని సిపియం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లో సిపియం మండలకమిటి సమావేశం కారం నరేష్ అధ్యక్షతన స్థానిక బియస్ రామయ్య భవన్ లో జరిగింది. సమావేశంలో మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూఏజన్సీ ప్రాంతమైన చర్ల మండలం అభివృద్ధికి వద్దిపేట చెక్ డ్యామ్ చాలకీలకమైన ప్రాజెక్టు అని, అటువంటి ప్రాజెక్టు పట్ల ప్రభుత్వాలు తీవ్ర వివక్షత చూపుతున్నాయని, అన్నారు .భద్రాచలం నియోజకవర్గం వ్యవసాయ అభివృద్ధికి వరప్రదాయని అయిన తాలిపేరు ప్రాజేక్టు 15 సంవత్సరాలు గా అదనపు గేట్లు నిర్మాణపనులు అసంపూర్తిగా వున్నాయని ఇందుకు అవసరమైన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పూడిక తీయటం కుడి ఎడమ కాలువలు చివరివరకు పూడిక తీసి రైతులకు నీరు అందిచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈబడ్జెట్ సమావేశాలలోనే చర్ల మండల కేంద్రంగా అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. తరుచు వేసవికాలంలో అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయని, లక్షల రూపాయల ప్రజల ఆస్థులు అగ్నికి ఆహుతి అవుతున్నాయని అన్నారు. ప్రజల ఆస్థులకు రక్షణ కల్పిచేందుకు అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు బడ్జెట్ సమావేశంలో ప్రకటన చేయాలని సిపియం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. వచ్చేవిధ్యాసంవత్సరం నుండి చర్లలో ప్రభుత్వడిగ్రీకళాశాల ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. చర్ల మండల కేంద్రాన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు నిలయంగా మార్చి ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చి దిద్దాలను సిపియం డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో పార్టీచేస్తున్న ప్రజా పోరాటాలకు ఆకర్షితులై సత్యానారయణ పురం గ్రామంనుండి జజ్జరి నాగమణి,సావిత్రి, సమ్మక్క, చర్ల నాయకుల కాలనీకి చెందిన కండెల పోశాలు సిపియం పార్టీలో చేరారు . వీరికి పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చావెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కె.బ్రహ్మాచారి, మండలకార్యదర్శి, మచ్చారామారావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటి సభ్యులు పొడు పుగంటి సమ్మక్క, బందెల చంటి, పామరు బాలాజి, దొడ్డి హరి నాగవర్మ, తాటి నాగమణి, శ్యామల చంద్రం,వరలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.



## జానపద కళాకారుల సంఘం ఎన్నిక

- డివిజన్ అధ్యక్షుడిగా ఎండి మూర్తుజా.



**అశ్వారావుపేట, మార్చి 14, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం డివిజన్ అధ్యక్షుడిగా నియోజకవర్గ కేంద్రానికి చెందిన ఎండి మూర్తుజా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ఆ సంఘం సమావేశం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా జిల్లా, డివిజన్ లకు నూతన కమిటీలను ఎన్నుకున్నారు. పట్టణానికి చెందిన సీనియర్ కళాకారుడు మూర్తుజా డివిజన్ అధ్యక్షుడిగా, జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించనున్నారని రాష్ట్ర సంఘం బాధ్యులు తెలియజేశారు. డివిజన్ అధ్యక్షుడు తో పాటు జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన మూర్తుజాను జిల్లాలోని కళాకారులు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు.

## కారు...బైకు ఢీ

- ఇద్దరికీ తీవ్రగాయాలు.



**లక్ష్మీదేవిపల్లి , మార్చి 14, ప్రజాజ్యోతి :** ఎదురెదురుగా వస్తున్న కారు ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టిన సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం భద్రాచలం నుంచి తనికెళ్ల వెళ్తున్న టిఎస్ 28 జి 1692 అనే నెంబర్ గల కారు అతివేగంగా వచ్చి చాతకొండ పంచాయతీ హమాలీ కాలనీ నుంచి మేయిన్ రోడ్డు ఎక్కుతున్నద్విచక్ర వాహనాన్ని లక్ష్మీదేవిపల్లి పంచాయతీ బావార్చీ హోటల్ సమీపంలో ఢీకొట్టింది. ద్విచక్ర వాహనం పై వెళ్తున్న బోళ్ల వీరన్నకు కాలు విరిగింది. మరో వ్యక్తి బండ్ల ఉపేందర్ కు కాళ్లు చేతులు నుజ్జు,నుజ్జు అయ్యాయి. సమాచారం తెలుసుకున్నలక్ష్మీదేవిపల్లి పోలీసులు క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హోలీ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి, మార్చి 15,ప్రజాజ్యోతి:** మండలం కోయగూడెం గ్రామం నందు హోలీ పండుగ సందర్భంగా వారి నివాసంలో ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య – లక్ష్మి దంపతులు రంగులతో హోలీ సంబరాలలో పాల్గొన్ని,నియోజకవర్గ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలొ సుక్కాలబోడు పంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా సర్దార్,కస్నా,సేవా, మోతిలాల్, శ్యామ్, కృష్ణ, వీరన్న,ప్రవీణ్, పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ సంబరాలు



**బూర్గంపహాడ్,మార్చి 14, ప్రజా జ్యోతి:** బూర్గంపహాడ్ మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి చిన్నా పెద్ద హోలీ వేడుకల్లో భాగంగా రంగులు పూసుకుని హోలీ సంబురాలు వైభవంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు హోలీ సంబరాలు నిర్వహించారు.అలాగే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బంది రంగులు చల్లి హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.పలు హాస్టళ్లలోనూ విద్యార్థుల రంగులు చల్లుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## రాములోరికి 'గోటి తలంబ్రాలు'




**బూర్గంపహాడ్, మార్చి14, ప్రజా జ్యోతి:** బూర్గంపహాడ్ మండలం సారపాక పరిధిలోని గాంధీ నగర్ లోని శ్రీకృష్ణమందిరం సేవా సమితి బృందం గోటితో వలసిన తలంబ్రాలు భద్రాచలం పాదయాత్రగా వెళ్లి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో సమర్పించారు. ఆలయ సభ్యులు గల్లా నాగభూషయ్య ఆధ్వర్యంలో మహిళలు పాదయాత్రగా వెళ్లి రాములోరిని దర్శించుకున్నారు. శ్రీకృష్ణ మందిరంలో గత కొన్ని రోజులుగా గోటితో తలంబ్రాలు స్థానిక సేవా సమితి మహిళ భక్త బృందం అత్యంత భక్తి శ్రద్ధలతో కొలిచారు. వచ్చే నెలలో జరగనున్న శ్రీరామ నవమి రాములోరి కళ్యాణానికి తలంబ్రాలు అందించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు చిరుకానుక



**బూర్గంపహాడ్, మార్చి 14, ప్రజా జ్యోతి :** బూర్గంపహాడ్ మండలం మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన నాగుర్ ఘని (హోటల్ హనీఫ్) పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల శ్రమను గుర్తించి రంజాన్ పండుగ సందర్భంగా కార్మికులకు చిరు కానుకగా దుస్తులను పంపిణీ చేశారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివని ఉదయం 6 గంటలకే విధులు నిర్వహిస్తూ గ్రామపంచాయతీని శుభ్రపరచుటలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు.అనంతరం ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగ రంజాన్,కఠోర భక్తిశ్రద్ధలతో దీక్ష చేస్తూ రోజుకు 14గంటల ఉపవాసం ఉంటూ దాదాపు 30 రోజులు పండుగను జరుపుకునే ముస్లిం సోదరులకు అల్లా మంచి ఆయురారోగ్యాలను ఇవ్వాలని కోరారు. మనసును,శరీరాన్ని అదుపు చేస్తూ దీక్ష చేస్తున్న ముస్లిం సోదరులకు మంచి జరగాలని అన్నారు.

# శ్రీ రాధాకృష్ణ స్వామి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే





**ఇల్లందు, మార్చి 14, ప్రజాజ్యోతి:** మండలంలోని కొమ్మగూడెం పంచాయతీ నాయకులగూడెం గ్రామంలో శుక్రవారం జరిగిన శ్రీ రాధాకృష్ణ స్వామి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మాజీ ఎంపిటిసి పూనెం సురేందర్, తాటి యశోద, నాయకులు కాకటి భార్గవ్, డి. శివ, పాయం నవీన్, తాటి రాంబాబు, నాగార్జున, మూతి కృష్ణ, లక్ష్మయ్య, చీమల వెంకన్న, గ్రామ పెద్దలు పాయం రామచంద్రం, చాపల పద్మ, ప్రజలు పాల్గొన్నారు.

## పరీక్షలను ఒత్తిడి లేకుండా వ్రాయండి

- దూబకుంట్ల దుర్గారావు, లైన్స్ క్లబ్ అధ్యక్షులు
- విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు పంపిణీ.





**అశ్వారావుపేట, మార్చి 14, ప్రజాజ్యోతి:** విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడి లేకుండా రాయాలని లైన్స్ క్లబ్ అధ్యక్షులు దూబకుంట్ల దుర్గారావు అన్నారు. శుక్రవారం రిజియన్ చైర్ పర్సన్ లయన్ గుడిపూడి వెంకటేశ్వరరావు ఆర్థిక సహాయంతో లైన్స్ క్లబ్ అశ్వారావుపేట ఆధ్వర్యంలో పలు పాఠశాలల్లోని 150 మంది విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ఫ్యాడ్స్ ,పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని పంపిణీ చేసేందుకు లైన్స్ క్లబ్ ఎప్పుడు సిద్ధంగా ఉంటుంది అన్నారు. సంవత్సరం పాటు చదువుకున్న విద్యార్థులు పరీక్షల సమయంలో ఎటువంటి ఆందోళన లేకుండా రాయాలని అప్పుడే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయన్నారు. విద్యార్థులకు సహాయం అందించిన లయన్ గుడిపూడి వెంకటేశ్వరరావు, లైన్స్ క్లబ్ సభ్యులకు విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు కోటగిరి సీతారామస్వామి, బలుమూరి సురేష్, కోటగిరి మోహన్ రావు, యూఎస్ ప్రకాష్ రావు, కొటారు చలపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏలో ఘనంగా హోలీ సంబరాలు



**భద్రాచలం, మార్చి 14, ప్రజాజ్యోతి:** భద్రాచలం ఐటీడీఏలో హోలీ వేడుకలు అంబరాన్నంటాయి. గిరిజనులు, మార్వాడీలు సాంప్రదాయ బద్ధంగా జరుపుకునే పండుగ హోలీ అని, చిన్నారుల నుంచి పెద్దల వరకు రంగులు పూసుకుని ఆనందంగా కేరింతలు కొడుతూ సంతోషంగా హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. ఐటీడీఏ పీవో సతీమణి మనీషా హోలీ సంబరాల్లో పాల్గొని తోటి అధికారులకు రంగులు పూసి సందడి చేశారు. కుటుంబసభ్యులతో కలిసి హో లీ వేడుకల్లో పాల్గొన్నారు. ప్రశాంత వాతావరణంలో హోలీ పండుగ సంతోషంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఐటీడీఏలో మహిళా సిబ్బం ది, నివాస గృహాల్లో మహిళలు, చిన్నారులతో కలిసి రంగులు చల్లుకుని హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఐటీడీఏ డీడీ మ ణె మ్మ, ఏసీఎంవో రమణయ్య, డీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ ధనలక్ష్మి, ఐటీడీఏ వివిధ విభాగాల సిబ్బంది, ఉద్యోగులు, మహిళలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## భద్రాచలం టెంపుల్ మొబైల్ యాప్ ను ఆవిష్కరించిన ఈవో



**భద్రాచలం, మార్చి 14, ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ సమాచారాన్ని తెలియ చేసేలా భద్రాచల టెంపుల్ యాప్(ఇన్ఫర్మేషన్ యాప్) భక్తుల సౌకర్యార్థం శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రమాదేవి విలేకరులతో మాట్లాడుతూ భద్రాచలం దేవస్థాన కార్యక్రమ సమాచారాన్ని భక్తులకు చేరవేసేలా ఆన్లైన్ మొబైల్ యాప్ ను రూపొందించడం జరిగిందని, ఆలయానికి వచ్చే భక్తుల కోసం రూట్మ్యాప్, పర్ణశాలు రూట్మ్యా ప్, అక్కడి ఆలయ సమాచారం, అత్యవసర సమయంలో ఆలయ సమాచారం పొందుపర్చడం జరిగిందన్నారు. ప్రయాణీకులు, పర్యాటకులు ఈ య భద్రాద్రి రామయ్యను దర్శించుకోవడంతో పాటు మరింత సమాచారం. అన్ని సౌకర్యాలు పొందవచ్చని, ఎమర్జన్సీ సమయంలో ఈ యాప్ ఉపయోగపడుతుండా కార్యక్రమంలో ఏఈవోలు శ్రావణ్ కుమార్, భవానీకృష్ణ, ఈఈ రవీందర్, వైదిక సిబ్బంది పాల్గొన్నారు.